# ఆటోమాటిక్ కెమేరా

మా స్నేహితుడు మూర్తి చాలా సరదా పురుషుడు. క్రొత్త వస్తువు ఏదైనా వస్తే అది మరునాడే తన ఇంటికి రావాలనే కోరిక, పట్టుదలా కలవాడు. సాధించనూ గలడు. ఈ మధ్య ఆటోమాటిక్ కెమేరా, ఒకటి పట్టుకొచ్చాడు. పేరు వినటం తప్ప దాన్ని చూచే భాగ్యం కలుగలేదు. కానీ దాని గొప్పదనం చాలా చోట్ల వినటం మటుకు జరిగింది రష్యాలో రోడ్ల మీద ఏర్పాటు చేయబడిన కెమేరాలు తప్పు దోవలో వెళ్తున్న కారు, లారీల బొమ్మల్ని ఠపీమని పట్టి వేస్తుందిట. ఇలాగే దొంగల్నీ—

ఆ రోజు ఆదివారం అవటం చేత దాన్ని దర్శిద్దామనే ఉద్దేశంతో వాళ్ళింటికి వెళ్ళాను. ఇల్లంతా నిశ్శబ్దంగా ఉంది. 'ఇంట్లో, ఉన్నాడో! లేడో!' అనుకొంటూ లోపలికి వెళ్ళాను. ఎవరూ కనిపించ లేదు. తలుపులన్నీ తెరచే ఉన్నాయి. చూస్తే అంతా సినిమా సెట్టింగ్ లాగా ఉంది.

'మూర్తీ' అని పిలిచాను.

లోపలనుండి సన్నని గొంతు వినవచ్చింది.

---

*ద్వితీయ బహుమతి రూ. 25*

పి. వి. సీతారామ్,
ఎల్. యం. ఇ. రెండవ సంవత్సరం
యం. బి. టి. పాలిటెక్నిక్,
నల్లపాడు (వయా) గుంటూరు-3.

'ఆ కుర్చీలో కూర్చోండి. బాత్ రూములోకి వెళ్లారు. వస్తారు.'

కుర్చీలో కూర్చున్నా.

రూములో నిశ్శబ్దం... నేనూ...

గడియారంలో నిమిషందాటింది.

మనిషి అచూకీ లేదు.

నా ముందు, కొంచెం ప్రక్కగా ఉన్న టీపాయిని చూచాను.

తళ తళ మెరుస్తూ, నా కేసి చూస్తూ ఉంగరం కనిపించింది.

'అరె! మూర్తికి ఎంత కేర్ లెస్ నెస్' అనుకొన్నా. బాత్ రూము కోకి వెళ్తూ అక్కడ పెట్టి వెళ్ళాడేమో!

ఉంగరం బాగా మెరుస్తోంది.

నా చేతి ఉంగరం చూచుకొన్నాను. అది అంత బాగా మెరవటం లేదు.

ఆ ఉంగరం నా మనస్సులో బొంగరంలా తిరగటం మొదలు పెట్టింది

ఉంగరంలోని రాయి కాంతి ఎక్కువైపోతున్నట్లనిపించింది.

తీసి ఆ రాయిని చూద్దామనిపించింది. నేను తీస్తూండగా మూర్తి వచ్చి చూస్తే నన్ను దొంగగా భావించుకొంటాడేమో! అయినా అడుగుల చప్పుడు వినిపించటం లేదు.

మెల్లగా నాచేయి ఆ ఉంగరానికి "షేక్ హాండ్" ఇచ్చింది.

మరుక్షణం ఆ ఉంగరం నా అర చేతిలో, అందంగా ఠీవిగా, నవ్వుతూ, వెలుగుతూ నా వైపు చూస్తూ, నన్ను వెక్కిరిస్తూ నిల్చున్నది.

ఇంతలో అడుగుల చప్పుడు విన వచ్చింది.

అటుకేసి చూ చా ను. మూర్తి రూములోకి వచ్చాడు.

"మూర్తీ! ఉంగరాన్ని యిలా పారేసి వెళ్ళావు. సొమ్ము అంటే అంత అజాగ్రత్త ఉం డ రా దు." అంటూ ఆ ఉంగరాన్ని మూ ర్తి కి యిచ్చాను.

మూర్తి న వ్వు తూ ఉంగరాన్ని వేలికి ధరించాడు.

మూర్తీ "కె మే రా" ని చూపి స్తావా... దాన్ని చూట్టానికేవచ్చా"

"ఓ! ఐసీ!" అంటూ అక్క డే తెరచిఉన్న ఓ అలమరలోంచి పుస్త కాల మధ్య నుంచి కెమేరా తీసు కొచ్చాడు.

దాన్ని చూచాను.

"ఎలా ఉంది?"

"బాగా నే ఉంది. ఇది దానంతట అదే ఫొటో ఎలా తీస్తుంది."

"ఫొటో తీయాల్సిన వస్తువుకీ, దీనికీ మధ్య కొంత సంబంధం ఏర్పర చాలి. అంతే"

ఏమిటో నా కర్థం కాలేదు. ఇదే కాదు నాకు సైన్సులో ఏదీ నమ్మ తగినదిగా కనిపిందు.

ఇంకా కులాసాగా ఏవో కబుర్లు చెప్పుకొన్నాం చాలాసేపు. మూర్తి వద్ద సెలవు తీసుకొని ఇం టి కి వచ్చాను.

• • •

రెండురోజులు గడిచాక ఓకవరు వచ్చింది. చించి చూచాను. ఓ తెల్లని కాగితం మీద నల్లనిసిరా పంక్తులు. ఓ ఫొటో!

ఫొటో చూచి ఆశ్చర్య పోయాను.

నా రెండు చేతులూ ఆ ఉంగ రాన్ని తీస్తున్నాయి. నా వ్రే లి ఉంగరం... నా గ డి యా ర ం ... అద్దంలో ప్రతిబింబంలా ఫొటోలో బొమ్మ.

ఉత్తరం తీసి చూచాను.

"బ్రదర్!

ఈ ఫొటోలో చేతులు ఎవరివో తెలుసుకొనే ఉంటావు. ఆ చేతులు చేస్తున్నపనీ ఏమిటో గ్ర హి ం చే ఉంటావు. రెం డు రోజులనుంచీ నా ఉంగరం కనిపించటంలేదు. ఈ ఫొటో నా ఉంగరం ఎవరు తీశారో చూపిస్తూనే ఉంది. కాబట్టి ఓ వారం రోజుల్లోగా నా ఉ ం గ ర ం కానీ, డబ్బులుకాని తిరిగి యిచ్చేయి. ఈ ఫొటో చించినా ఫ ర్వా లే దు. ఇలాంటి కాపీలు నా దగ్గర చాలా ఉన్నాయన్న సంగతి మరచి పోకు. దాంతోపాటు నా ఉంగరం సంగతి. మరి సెలవు.

మూర్తి."

ఏం చేయాలో తో చ క ఆలో చిస్తూ కూర్చున్నా.

□□□